


# ప్రజాజ్యోతి

## మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

ఆదివారం 23 నవంబర్ 2025 | పేజీలు : 10




మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఇందిర మహిళా శక్తి యూనిఫాం చీరల పంపిణీ

మల్లేశ్వరం హైలాండ్ పర్యటక కేంద్రం

పెద్దగుట్ట చుట్టూ పక్కల సముద్రం

పెద్దగుట్ట ఐలాండ్ పై క్యాటజీల భూమి పూజ

-మహిళల సంక్షేమ లక్ష్యంగా ముందడుగు

-పండుగ వాతావరణంలో చీరల పంపిణీ

రాష్ట్రఎక్సైజ్ శాఖ, పురావస్తు శాఖ, సాంస్కృతిక శాఖ ,పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు

# మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి



## ప్రజా ప్రభుత్వంలో మహిళల సాధికారతకు పెద్దపీట

06

## అడ్డాకుల సర్పంచ్ స్థానానికి పోటీ ఎక్కువ

### కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు రెబల్స్ బెడద...

ఇన్నాళ్లు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సర్పంచ్ అభ్యర్థుల ఉత్కంఠకు శనివారం తెరధించారు. మహబూబ్నగర్ ఆర్డిఓ రిజర్వేషన్లను ఖరారు చేసి విడుదల చేశారు. దీంతో ఆశావహులలో సంతోషం వ్యక్తం అవుతుంది. అడ్డాకుల సర్పంచ్ స్థానం జనరల్ కేటగిరికి కేటాయించినందున అభ్యర్థుల పోటీ పెరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. జనరల్ స్థానం కాబట్టి ఓ.సీల తో పాటు బీ.సీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు సైతం పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. దీంతో ఓ.సి నాయకులకు తమ తమ సొంత పార్టీలలో రెబల్స్ బెడద తప్పేటట్లు లేదు. అడ్డాకులలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో అంతర్గత విభేదాలు చాలా రోజుల నుండి ఉన్నాయి. సర్పంచ్ ఎన్నికలు కాబట్టి పార్టీ గుర్తు లేకుండా నిర్వహిస్తారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నుండి స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అభ్యర్థులను ఖరారు చేయవలసి ఉంటుంది. కొన్ని పార్టీలలో మొదటినుండి పార్టీకి కష్టపడ్డ కార్యకర్తలను దూరంగా ఉంచడం జరిగింది. పార్టీలోకి కొత్తగా వచ్చిన వ్యక్తులకు అధికారం, ప్రిఫరెన్స్ ఇవ్వడంతో చాలామంది కార్యకర్తలు పార్టీలకు దూరంగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినప్పుడు తమ సత్తా చూపిస్తామని ఇన్నాళ్లు మౌనంగా ఉన్నట్లు తెలిసింది. పార్టీలలో రెబల్స్ బెడద తగ్గించడంతోపాటు పార్టీకి దూరంగా ఉన్న నాయకులను నాయకులు కలుపుకు పోతారు లేదో వేచి చూడాలి.

**అడ్డాకుల. నవంబర్ 22 ( ప్రజా జ్యోతి)**

# మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి

**కొల్లాపూర్ నవంబర్ 22 ప్రజా జ్యోతి.**
పెంట్లవెల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు.మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమ అభివృద్ధి కోసం చేస్తున్నటువంటి కార్యక్రమాలను ప్రతి ఒక్క మహిళ సంగం సభ్యురాలు మహిళలు సద్వినియోగం చేసుకొని కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని కోరినారు.

మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇంద్ర మహిళ శక్తి యూనిఫామ్ చీరల పంపిణీ కార్యక్రమానికి హాజరైనటువంటి ప్రతి ఒక్క మహిళా సంఘం అధ్యక్షురాలకు కార్యదర్శులకు కోశాధికారి లకు మహిళా సంఘం అధ్యక్షురాలకు అందరికీ నమస్కారములు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రం రాక ముందుకు పరిపాలించినటువంటి 22 మంది ముఖ్యమంత్రులు 65 వేల కోట్ల రూపాయల అప్పు చేస్తే.గత పది సంవత్సరాలు పరిపాలించిన కేసీఆర్ 8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీసే విధంగా పరిపాలించారు. తద్వారా ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఇచ్చినటువంటి ఒక్కక్క హామీని నెరవేర్చుటకు అహర్నిశలు కష్టపడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన మంత్రులు ఎమ్మెల్యేలు పనిచేస్తున్నారు.రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చినటువంటి తులం బంగారం ప్రతి మహిళ సభ్యురాలకు 2500/- ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర ఆర్థిక స్తోమత ఇబ్బందులు కఠినాత్మకంగా ఉన్నందున ఆ యొక్క పథకాలను ఇంప్లిమెంటేషన్ కోసం కొంత సమయం పడుతుంది ఎందుకనగామన కుటుంబంలో జీవన విధానం కొనసాగించుటకు ప్రతి ఒక్క కుటుంబం అప్పులు చేసి కుటుంబాన్ని ఏ విధంగా అయితే అభివృద్ధి కోసం కష్టపడతామోరాష్ట్ర ప్రభుత్వం కూడా మన దేశ ఆర్బిఐ బ్యాంకు దగ్గర అప్పు మరియు ప్రపంచ బ్యాంకు దగ్గర అప్పు తీసుకొని ప్రజలకు ఇచ్చినటువంటి సంక్షేమ పథకాలను అందించుటకు కష్టపడడం జరుగుతుందని ప్రజలకు వివరించారు.కెసిఆర్ చేసిన 8 లక్షల కోట్ల అప్పులకు ప్రతినెల 6500 మిత్తి కట్టడం ద్వారా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను ఇంప్లిమెంటేషన్ చేయడానికి ప్రభుత్వం ఇబ్బందికరంగా మారింది మన రాష్ట్ర ప్రజలకు ప్రతి మహిళకు 2500 కులం బంగారం ఇవ్వడానికి దాదాపుగా 4000 కోట్ల రూపాయలు అవసరం పడుతుంది కానీ వారు చేసినటువంటి అప్పుల ద్వారా నిత్య ప్రతినెల 6,500 కోట్ల రూపాయలు కట్టవలసి వచ్చినందున రాష్ట్ర ప్రజలకు ఇచ్చినటువంటి హామీని నెరవేర్చుటకు ఇబ్బందిగా మారిందని ప్రజలకు వివరించారు.అలాగే ప్రతి కుటుంబం ఉదయం ఐదు గంటల నిద్రలేచి ఒక గంట పాటు వ్యాయామం చేసి ఆరోగ్యమే మహాభాగ్యంగా ఉండాలని ఎన్ని వేల కోట్ల రూపాయలు సంపాదించిన ఆరోగ్యం బాగా లేకపోతే జీవితం అంతా వృధా పాయస అని ప్రజలకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కొల్లాపూర్ నియోజకవర్గానికి దాదాపుగా 25 కోట్ల రూపాయల ఎల్ఓసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు వివిధ గ్రామాలలో పంపిణీ చేశారు.అలాగే ప్రతి ఒక్క కుటుంబ మహిళ యజమానురాలు దయచేసి మీయొక్క పిల్లలను ప్రభుత్వ స్కూల్లో చేర్పించి ఆర్థిక సంక్షోభం నుంచి బయటకు రావడానికి అవకాశం ఉంటుంది వారు ఎంతో కష్టపడి చదివి ప్రభుత్వ నిర్వహించినటువంటి పోటీ పరీక్షలో నెక్కి మళ్ళీ వారు ఈ రోజు మన పిల్లలకి చదువు చెప్పడం జరుగుతుంది కాబట్టి మేధావులు మాత్రమే ప్రభుత్వ ఉద్యోగం సాధించగలుగుతారు కాబట్టి వారి చేత బోధన చెప్పడం ద్వారా మన పిల్లల భవిష్యత్తు కూడా పూర్తిగా బాగుంటుంది కాబట్టి ప్రభుత్వ స్కూలుకు పంపించి అప్పుల బాధల నుంచి విముక్తి కలిగించుకోవాలని ప్రజలకు సూచించారు.ప్రతి ఒక్క గ్రామం నుండి ప్రైవేట్ స్కూలుకు పంపించే కుటుంబాలు దాదాపుగా ప్రతి సంవత్సరానికి ఒక గ్రామానికి 50 లక్షల ప్రైవేట్ స్కూల్లోకి ఫీజులు చెల్లిస్తున్నారు.కాబట్టి ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం గురుకుల పాఠశాలలో అందజేస్తున్నటువంటి సంక్షేమం గురించి ప్రతి గ్రామంలో ఉన్న రచ్చబండ దగ్గర గ్రామ కమిటీలు అందరూ కూర్చొని చర్చించుకొని అవగాహన కల్పించుకొని కుటుంబాన్ని ఆర్థికంగా ఎదిగేందుకు ఆలోచనలు చేయాలని కుటుంబ సమేతంగా సంతోషంగా ఉండేందుకు ఒకరికొకరు సహకరించుకొని వివరించారు అప్పుడే గ్రామాలను అభివృద్ధి అని మంత్రి వివరించారు అనంతరం.అక్కడ నుండి మల్లేశ్వరం గ్రామంలో పెద్ద గుట్ట దగ్గర హైలాండ్ టూరిజంగా పర్యట కేంద్రముగా ప్రకటించిన ఐలాండ్ పెద్దగుట్ట మధ్యన క్యాటజీలు నిర్మించడానికి భూమి పూజ శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు. ఐలాండ్ చుట్టుముట్టు పక్కల సముద్రం మధ్యలో పెద్ద గుట్ట వాటిపైన ప్యాకేజీలు పెద్దగుట్ట సమీప ప్రదేశంలో సప్త నదులు కలిసే ప్రదేశం ఇక్కడ అర్ధగేశ్వర శివయ్య దేవాలయం పుణ్యక్షేత్రంగా వెలిసిన శివుని దేవాలయము ఉండేది మల్లేశ్వరం కి పేరు ప్రతిష్టలు చరిత్ర పురాణాలలో ప్రసిద్ధి చెందిన ప్రాంతము.హైలాండ్ పర్యట కేంద్రానికి ప్రకటించి అనువైన ప్రదేశం అని పక్కలో ఉన్న సోమశిల కంటే ఇక్కడ చుట్టుపక్కల చూడ చక్కని ప్రదేశాలు అందాలతో ఐలాండ్ ప్రదేశాలు వెలిగిపోతాయని అదేవిధంగా కృష్ణానాది శ్రీశైలం బ్యాక్ వాటర్ మధ్యలో ఉన్న మల్లేశ్వరం హైలాండ్ పర్యటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి జూపల్లి తెలిపారు. ఇక్కడ ఎన్నో సంవత్సరాలుగా భూమి లోపల ఉన్న భీమ లింగానికి ఎక్కువ పేరు ప్రతిష్టలు ఉన్నాయి అనంతరం ఎక్కడ లేని విధంగా చూడ చక్కని అందాలతో శిల్పాలతో చెక్కబడిన విగ్రహాలు దేవాలయాలు ఇక్కడ ఉన్నాయి ఇలాంటి విగ్రహాలు ఎక్కడ లేవని పురాణాలు చెబుతున్నాయి. జటప్రోల్లో ఉన్న దేవాలయాలను మళ్ళీమల్లేశ్వరం హైలాండ్ పెద్దగుట్టపై నిర్మించుకుంటే మళ్ళీ పూర్వ వైభోగంగా కళకళలాడుతూ ఉంటుందని మల్లేశ్వరం గ్రామ ప్రజలు మంత్రికి మొరపెట్టుకున్నారు. కార్యక్రమంలో పెండ్లవెల్లి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మదగం నరసింహ యాదవ్ గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు. మండల పరిషత్ అధికారి వారి సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**నాగర్ కర్నూల్ :నవంబర్ 22 ప్రజా జ్యోతి**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని,మహిళలు స్వశక్తితో ఎదిగి,వారి కాళ్ల మీద వారు నిలబడేలా పథకాలు తెస్తున్నామని,మహిళలు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా రాణించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.శనివారం నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ,కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, ఆడబిడ్డల శ్రేయస్సు కోసం ఫ్రీబస్ సౌకర్యం కల్పించిందన్నారు.వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా వాటికి యజమానులను చేయడం,అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణను అప్పగించడం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు అప్పగించడం వంటి చర్యల అనేక కార్యక్రమాల ద్వారా వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళుతున్నాం. రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ క్యాంటీన్లు, మీ-సేవ కేంద్రాల బలోపేతం, బస్సుల కొనుగోలుకు లోన్లు, సోలార్ కేంద్రాల ఏర్పాటు, వడ్ల కొనుగోలు సెంటర్ల అప్పగింత, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సభ్యులకు, లోన్ల వంటి ఎన్నో కీల పథకాలను మహిళల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సు ద్వారా 8 వేల కోట్ల రూపాయలను మిగిల్చిందని, మహిళలు అందరూ బస్సు స్కీంను వినియోగించుకుంటూ మహిళలు ఆర్టీసీ బస్సులకు ఓనర్లవుతున్నారనిగుర్తు చేశారు.ప్రజా పాలన రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ప్రభుత్వం తరపున తెలంగాణ ఆడబిడ్డలకు సారె పెట్టి గౌరవించాలని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించి,ఇందిరా గాంధీ జయంతి రోజున గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. డిసెంబర్ 9 వరకు 18 ఏళ్లు నిండిన ఇందిరమ్మ చీరలను మహిళలందరికీ చీరలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా రాణించాలి -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని,మహిళలను వ్యాపారాల్లో రాణించే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం అందించే చీరలను మహిళలు గౌరవంగా భావించి,ఆర్థిక అభ్యున్నతికి రాణించేలా వ్యాపారాలను రాణించాలని,రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని, వారి కోసం రుణాలను అందిస్తున్నదని,వ్యాపార రంగాల్లో రాణించేలా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఒక ఇంట్లో ఒక మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఆ కుటుంబం ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల పనులు ఇవ్వడం జరిగిందని, పెట్రోల్ పంపులు,వడ్డీ లేని రుణాలు,ఆర్టీసీ బస్సులకు యజమానులు, మహిళా శక్తి క్యాంటీన్ లు,సోలార్ విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేసేలా కృషి జరుగుతుందని అన్నారు.పెద్దకొత్తపల్లి మండలానికి సంబంధించిన 67 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను 1 లక్ష 16 వేల చొప్పున లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు.మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ లబ్ధిదారులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను,షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు,కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, పెద్దకొత్తపల్లి తాహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో, అధికారులు ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పట్ల మోడీ నిరంకుశ వైఖరి




## బడా కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ

### బి శివ వర్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు.

**కొల్లాపూర్ నవంబర్ 22 ప్రజా జ్యోతి**
మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో జీవో కాపీలను దగ్ధం చేస్తూ నిరసన తెలిపిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి శివ వర్మ మాట్లాడుతూ. కార్పొరేట్లకు ఊడిగం చేసేలా లేబర్ కోడ్స్ ఉన్నాయని వాటిని వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు ప్రతిపక్షాల మాట ఏమాత్రం వినకుండా దుర్మార్గమైన చట్టాలను తీసుకురావడం కార్మిక వర్గం పట్ల మోడీ నిరంకుశ వైఖరి ఆలంబిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు

దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు ఆందోళనలు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిపి ఐదేండ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహజ్వాలలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చింది. బీహార్‌లో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజారిటీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైంది. దానిలో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెస్తూ శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తక్షణం ఈ కోడ్‌లు అమల్లోకి వస్తాయని ప్రకటించింది. వేతనాల కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రతా కోడ్ 2020, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ 2020లు ఇక అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కార్మిక సంఘాలు, కార్మికరంగ నిపుణులు, ప్రతిపక్ష పార్టీలు పౌరసమాజం, ప్రజాసంఘాలు ఈ కోడు లను తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మికులు సమ్మె హక్కుతోపాటు అనేక ప్రయోజనాలను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు

కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రమశక్తిని అందించడం, ఫలితంగా వారు మరిన్ని ఆర్థిక లాభాలను గడించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందని జాతీయ కార్మిక సంఘాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఈ కోడ్‌ల అమలు వల్ల కార్మికుల పని గంటలు పెరుగుతాయి. అసంఘటిత రంగ కార్మికులకు చట్టపరిధిలో లభించే హక్కులు హరించబడతాయి. అలాగే లేబర్ కోడ్‌లలో 'వేతనాలు' అనే పదానికి కొత్త నిర్వచనం ఇచ్చారు. బోనస్, ఇంటి అద్దె అలవెన్స్, రవాణా భత్యం, కమిషన్ మొదలైన ప్రయోజనాలను వేతనాల నిర్వచనం నుంచి మినహాయించారు. దానితోపాటు మొత్తం వేతనంలో ఈ మినహాయింపులు 50 శాతం దాట రాదని షరతు విధించారు గ్రాట్యుటీ, రిట్రెంచ్‌మెంట్ పరిహారాన్ని దీనిలో చేర్చలేదుసంపద పంపిణీ చేయకుండా ఆర్థిక వృద్ధిపై దృష్టి సారిస్తే నిరుద్యోగం పెరుగుతుందనే వాస్తవాన్ని కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు ఫలితంగా పారిశ్రామిక వర్గాలు, కార్పొరేట్లు శ్రమశక్తిని యథేచ్ఛగా దోచుకొనేందుకు మార్గం సుగమం చేసినట్టు అవుతోంది ఆయన అన్నారు

**సామాజిక భద్రత లేదు**

అసంఘటితరంగ కార్మికులకు గిగ్ వర్కర్లు, డెలివరీ బాయ్స్ ఆటో డ్రైవర్లు మొదలైన కార్మికులు తమ ఆర్థిక ప్రయోజనాలను కోల్పోతారు ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల ద్వారా కార్మికులకు లభిస్తున్న రక్షణ హక్కులు, కేంద్రం అమల్లోకి తెచ్చిన లేబర్ కోడ్‌లతో హరించుకుపోతాయి ఉద్యోగ భద్రత కరువవుతుంది. కార్మికులు సమ్మె చేయాలంటే 60 రోజుల ముందుగా నోటీసు ఇవ్వాలి

మహిళలు, అసంఘటిత రంగంలో పని చేసే కార్మికుల నిర్దిష్ట అవసరాలను పట్టించుకునే క్లాజులు ఏవీ లేబర్ కోడ్‌లలో లేవు. చిన్న చిన్న సంస్థలలో పని చేసే వారికి సంబంధించి ప్రత్యేకంగా ఎలాంటి రక్షణ చర్యల్ని సిఫార్సు చేయలేదు. పని ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న లింగ వివక్ష, అసమానతలను నివారించేందుకు లేబర్ కోడ్‌లలో ఎలాంటి చర్యలు లేవు. అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు ప్రసూతి ప్రయోజనాలు అందే పరిస్థితులు లేవు. ఇ-రిజిస్ట్రేషన్, ఆధార్‌తో ముడిపడిన ప్రయోజనాలు డిజిటల్ పరిజ్ఞానం లేని కార్మికులకు ప్రతిబంధకంగా మారతాయి ఇలాంటి దుర్మార్గమైన చట్టాలు తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ కార్మిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయడానికి పూనుకున్నదని ఆయన అన్నారు 1885 చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు పెంచి కార్పొరేట్లకు బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేసే విధంగా ఈ చట్టాలను రూపొందించారని ఆయన తీవ్రంగా విమర్శించారు.. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని ఆయన సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జే వెంకటరమణ, ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం, అమాలి యూనియన్ నాయకులు శివశంకర్, సిఐటియు రాము, కిట్టయ్య, నరసింహ, సామి, బాలకృష్ణ, రాజు, రామకృష్ణ, బాలరాజు, వెంకటేష్, బాలస్వామి, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**వెల్దండ (ప్రజా జ్యోతి) నవంబర్ 22:**
వెల్దండ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకాన్ని శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని రకాల పథకాలపై మహిళలలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మరింత చేరువ అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో భూపతి రెడ్డి, సంజీవ్ కుమార్, వెంకటయ్య గౌడ్, మోతిలాల్ నాయక్, పర్వత్ రెడ్డి, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి మహిళా సమైక్య ఏపీఎం శ్రీదేవి మహిళా సంఘాల మండల కార్యదర్శి జ్యోతి, వివో ఏ లు జంగమ్మ, చంద్రశేఖర్, మణిపాల్, వసంత, జావేద మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులతో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి..

### కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున....

### చోరీల పట్ల ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం...

**కల్వకుర్తి, నవంబర్ 22(ప్రజా జ్యోతి):**అపరిచిత వ్యక్తులతో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున సూచించారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున ప్రయాణికుల వస్తువులు మొబైల్ ఫోన్లు చోరీకి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోరీల పట్ల ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రయాణికులు బస్సులను ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు తమ విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు, డబ్బులు చోరికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. బస్టాండ్ ఆవరణలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై మాధవరెడ్డి, రెండవ ఎస్సై రాజశేఖర్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.





## పరమేశ్వరి మెడికల్ స్టోర్ ప్రారంభించిన మంత్రి జూపల్లి

కొల్లాపూర్ నవంబర్ 22 ప్రజా జ్యోతి
పట్టణంలో నూతనంగా నూతనంగ ఏర్పాటు చేసిన పరమేశ్వరి మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ఆహ్వానం మేరకు రాష్ట్ర మంత్రివర్యులు ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు హాజరై వారికి డాక్టర్ స్వామి కుటుంబ సభ్యులు బొకే తో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కొల్లాపూర్ పట్టణంలో అందరికీ అందుబాటులోకి సరసమైన ధరలతో మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ను హోల్ సేల్ మరియు రిటైల్ లో అందించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం అభినందనీయమని యాజమాన్యానికి మంత్రి జూపల్లి శుభాకాంక్షలు తెలియజేశారు,వారితో పాటు ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి మల్లఖంబు క్రీడా పోటీలకు రఘుపతిపేట విద్యార్థులు ఎంపిక...



కల్వకుర్తి, నవంబర్ 22(ప్రజా జ్యోతి):
ఈనెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు చౌటుప్పల్లో జరిగిన అండర్ -14,అండర్ -17 బాల బాలికల మల్లఖంబు క్రీడా పోటీల్లో కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నాగేశ్వరి,ఈశ్వర్, లు పాల్గొని చక్కని ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని అదేవిధంగా ఈనెల 8తేదీ నుండి 10వ తేదీ వరకు రఘుపతిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన అండర్ - 19 విభాగంలో యామిని చక్కని ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని శనివారం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పోలే అంజయ్య పేర్కొన్నారు.రఘుపతిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఈ ముగ్గురు క్రీడాకారులు ఈనెల 24తేదీ నుండి 28వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినిలో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అంజయ్యతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, షకీల్,భాస్కర్,మల్లయ్య,విజ్జి, తిరుపతయ్య,సుభాష్,లు ఈ క్రీడాకారులను అభినందించినట్లు ఫిజికల్ డైరెక్టర్ పోలే అంజయ్య తెలిపారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధం

### రిజర్వేషన్లపై డెడికేషన్ కమిషన్ నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం

### రిజర్వేషన్లను 50% అందించకుండా కొత్త ప్రతిపాదనను కమిషన్




కొల్లాపూర్ నవంబర్ 22 ప్రజా జ్యోతి.
గ్రామపంచాయతీ ఎన్నికల కోసం అంతా సిద్ధమవుతోంది
డెడికేటెడ్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా మండలాల వారీగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయడానికి కసరత్తు వేగంగా సాగుతోంది. బీసీ రిజర్వేషన్లు 23శాతం చొప్పున ఉండేలా ఇప్పటికే డెడికేటెడ్ కమిషన్ ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా, దాన్ని మంత్రులకు పంపి ఆమోదముద్ర పడేలా ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంది. ఆ తర్వాత ఆ కమిషన్ నివేదికను అందులో బీసీల రిజర్వేషన్‌లను ఏ జిల్లాలో, ఏ మండలంలో ఎంతచొప్పున ఖరారు చేశారన్న అంశాలను అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపించారు. కలెక్టర్లు దాన్ని పరిశీలించి మండలాలకు కూడా పంపించారు. దాని ప్రకారం మండల స్థాయిలో సర్పంచ్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు బీసీ రిజర్వేషన్లకు సంబంధించి మొత్తం కసరత్తు పూర్తయింది. ఇందులో డెడికేటెడ్ కమిషన్ చెప్పినదానికి, మండలాల స్థాయిలో అదే ప్రకారం సర్పంచ్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు బీసీ రిజర్వేషన్ల ఖరారుకు ఎలాంటి ఇబ్బంది లేదని నిర్ధారించుకున్నారు. దీంతో శనివారం రాష్ట్రవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల ఖరారు ఎలా చేయాలన్న దానిపై ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసే అవకాశం ఉంది. ఇప్పటికే అ?నధికారికంగా మండల స్థాయిలో పూర్తిచేసిన బీసీ రిజర్వేషన్ల చార్ట్ సిద్ధంగా ఉండడంతో అధికారికంగా మార్గదర్శకాలు ఇచ్చిన వెంటనే మళ్లీ ఒకసారి వాటిని పరిశీలిస్తారు. ఆదివారం నాటికి ఆ జాబితాలను అధికారికంగా ఖరారు చేసి అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి పంపిస్తారు. 24న.సోమవారం హైకోర్టులో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై కేసు ఉంది. ఆ కేసు సందర్భంగా ప్రభుత్వం తాము ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని చెప్పి, తాము చేసిన కసరత్తు వివరాలను కూడా సమర్పించనుంది. అనంతరం 25వ తేదీన మంత్రివర్గ సమావేశం ఉంది. 26వ తేదీన గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూలు వెలువడే అవకాశాలున్నాయని సమాచారం. కాగా, ఇప్పుడు చేస్తున్న కసరత్తు అంతా బీసీల రిజర్వేషన్లకు సంబంధించే. రాష్ట్ర ప్రభుత్వం చేసిన బీసీ కులగణన ఆధారంగా డెడికేటెడ్ కమిషన్ గతంలో 42శాతానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని చెప్పింది. దాని ప్రకారమే ఈ సెప్టెంబరులో రిజర్వేషన్లను క్షేత్రస్థాయిలో ఖరారు చేశారు. అదే సమయంలో ఎస్సీ, ఎస్టీలకు కూడా 2011జనాభా లెక్కల ?ఆధారంగా సర్పంచ్, వార్డుల్లో రిజర్వేషన్లు ఖాయం చేశారు. అయితే బీసీ రిజర్వేషన్లు 42శాతం అనేది అమలు సాధ్యం కానందున ఇప్పుడు మళ్లీ పాత పద్ధతిలో బీసీలకు 23శాతం చొప్పున సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తున్నారు. మొత్తం మీద రిజర్వేషన్లు 50శాతం మించకుండా మాత్రం చూసుకుంటున్నారు పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైంది పంచాయతీ రిజర్వేషన్లపై ఇరిగేషన్ కమిషన్ నివేదికను రాష్ట్ర జాతీయ ఆమోదించింది రిజర్వేషన్లను 50% మించకుండా కొత్త ప్రతిపాదనలో కమిషన్ సమర్పించింది. జీవో ఆధారంగా నేడు రేపు వార్డుల రిజర్వేషన్లు ఎంపీడీవో కార్యాలయాలలో సర్పంచ్ రిజర్వేషన్ ఖరారు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది ఎన్నికల ప్రక్రియలు వేగవంతం చేసే దిశగా చర్యలు చేపట్టింది.

# ఉత్తమ సేవలకు ప్రత్యేక గుర్తింపు...

### వృద్ధాశ్రమ నిర్వాహకుడు వెంకటయ్యను సత్కరించిన అడిషనల్ కలెక్టర్




కల్వకుర్తి, నవంబర్ 22(ప్రజా జ్యోతి):
కల్వకుర్తి పట్టణంలోని ప్రజల భాగస్వామ్య సంస్థ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉత్తమ సేవలందిస్తున్న వృద్ధాశ్రమ నిర్వాహకుడు పెరుమాళ్ళ వెంకటయ్యను జిల్లా అడిషనల్ కలెక్టర్ అమరేందర్,డిడబ్ల్యూఓ రాజేశ్వరిలు సత్కరించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో శనివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డీడబ్ల్యూఓ రాజేశ్వరి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ అమరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో గత 16 ఏండ్లుగా వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తూ వృద్ధులకు అన్ని విధాలుగా తోడుగా ఉంటూ సేవలందిస్తున్న నిర్వాహకుడు పెరుమాళ్ళ వెంకటయ్యను అడిషనల్ కలెక్టర్ అమరేందర్, డిడబ్ల్యూఓ రాజేశ్వరిలు అభినందిస్తూ శాలువా, మెమొంటోతో సత్కరించారు. వృద్ధులకు సేవ చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు సీనియర్ సిటిజన్స్ నాయకులు,అధికారులు, బిజినపల్లి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు రాణి కుమారి,పలువురు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన సంగ్రామ్ సింగ్

-పుష్పగుచ్ఛంతో స్వాగతించిన అడిషనల్ ఎస్.పి వెంకటేశ్వర్లు




నాగర్ కర్నూల్ : 22 నవంబర్ ప్రజా జ్యోతి
ఇటీవల జరిగిన ఐపీఎస్ బదిలీలలో భాగంగా 2015 బ్యాచ్కు చెందిన డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ నాగర్ కర్నూల్ జిల్లా నూతన ఎస్.పి గా నియామకం అయ్యారు.ఇప్పటి వరకు నాగర్ కర్నూల్ ఎస్పీగా విధులు నిర్వహించిన గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీ.సీ.పీ గా బదిలీ అయ్యారు.గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జిల్లా ఎస్.పి గా రెండేళ్లకు పైగా సేవలు అందించారు.నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్.పి డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ హైదరాబాద్ సీ.ఐ.డీ విభాగంలో విధులు నిర్వహించారు.ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్,కొత్త ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ కు అధికారికంగా ఛార్జ్ ఇచ్చారు.

# కేశంపేట గ్రామం విద్యుత్ అంతరాయానికి తెర.!

## - ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులతో సరఫరా పునరుద్ధరణ

రేవల్లి, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):
రేవల్లి మండలంలోని కేశంపేట గ్రామంలో గత వారం నుంచి కొనసాగుతున్న తీవ్రమైన విద్యుత్ అంతరాయాలు గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశాయి. గ్రామంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఆకస్మికంగా దెబ్బతినడంతో గ్రామంలో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది. గ్రామస్తులు స్థానిక కాంగ్రెస్ నాయకుడు సురేష్ గౌడ్ కు తెలపడంతో వెంటనే డిస్కం అధికారులకు సమాచారమిచ్చారు. శనివారం ఇంజనీర్ల బృందం గ్రామానికి చేరుకుని ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించిన అనంతరం మరమ్మత్తులు చేసి ట్రాన్స్‌ఫార్మర్‌ను పూర్తిగా సేవలోకి తీసుకువచ్చారు. గ్రామస్తులు ఏఈ శ్రీశైలం, సబ్ ఇంజనీర్ సురేష్‌తో పాటు టెక్నీషియన్‌లకూ కృతజ్ఞతలు తెలిపారు.



# సీఎం రేవంత్ రెడ్డివి సుద్దపూస మాటలు

## 10 మంది ఎమ్మెల్యేలను ఎన్నికలల్లో పోటీ చేయకుండా చట్టం తేవాలి

## పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలను పోటీ చేయకూడదు

## ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా నాయకుడు

## ప్రజా తీర్పును కాలరాస్తున్న ఎమ్మెల్యేలు

## ప్రజా తీర్పుకు ఎంతటి వారైనా తలవంచక తప్పదు

## బీసీ చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భాస్కర్ గౌడ్

కొల్లాపూర్ నవంబర్ 22 ప్రజా జ్యోతి.
పట్టణ కేంద్రంలో బీసీ చైతన్య వేదిక భవనంలో ఫ్రంట్ మీడియా సమావేశం అయ్యారు.సీఎం రేవంత్ రెడ్డివి సుద్దపూస మాటలని బీసీ జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భాస్కర్ గౌడ్ మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేలను చేర్పించారు.పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులతో కాలయాపన చేయకుండా ఏ ఎన్నికలల్లో కూడా తిరిగి పోటీ చేయకుండా నూతన చట్టాన్ని తీసుకురావాలి పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు ప్రజా తీర్పును కాలరాస్తున్నారన్నారు.పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలను మళ్ళీ ఎటువంటి ఎన్నికలల్లో పోటీ చేయకుండా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు నూతన చట్టాన్ని



తీసుకురావాలన్నారు.ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు ఇతర పార్టీలోకి వెళ్లకుండా సుప్రీంకోర్టు కూడా గట్టి తీర్పు ఇవ్వాలన్నారు.ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్ళీ పోటీలో నిలబడకుండా చట్టబద్ధతతో కూడిన నూతన చట్టాన్ని తీసుకురావాలన్నారు. పార్టీ ఫిరాయింపుదారులపై ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చట్టం తేవాలి.లేకపోతే భవిష్యత్ లో ప్రజాధనం, ప్రజాతీర్పును వ్యతిరేకించిన వాళ్ళము అవుతాము. భారత రాజ్యాంగ బద్ధంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగ విలువలను కాపాడవలసిన పెద్ద మనసులే రాజ్యాంగానికి విరుద్ధంగా ఉండడం సరికాదని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా నాయకులు ఆ నాయకుడే ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పనిచేసినప్పుడు ప్రజల తీర్పులు కాలరాసినప్పుడే ప్రజలే మళ్లీ తీర్పు చెప్తారు ప్రజా తీర్పు ఎంతటి వారైనా తలవంచక తప్పదు.

# గ్రామ పంచాయతీ సర్పంచ్ , వార్డులు రిజర్వేషన్ ఖరారు

ప్రజా జ్యోతి నవంబర్/22/2025
కృష్ణ : మండలం కేంద్రముతో పాటు అన్ని గ్రామాల సర్పంచ్ 13గ్రామం సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్ ఖరారు.
కృష్ణ మండలం కేంద్రముతో పాటు 13 గ్రామ సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్ మండలం ఎంపీడీఓ కార్యాలయంలో విజయలక్ష్మి విడుదల చేశారు.
కృష్ణ జనరల్ , ఖాన్ దొడ్డి జనరల్, మురహరి దొడ్డి జనరల్, హిందూపూర్ జనరల్, చేగుంట జనరల్ , కూసుమూర్తి జనరల్ , ముడుమాల్ జనరల్ , గుడెబల్లూర్ బిసి , కున్సీ బిసి , అలంపాలి బిసి , గురుజల్ బిసి , తంగడిగి ఎస్సి అని అన్నారు. అదేవిదంగా మండలం వార్డులు మహిళ రిజర్వేషన్ ఖరారు చేసినట్లు కృష్ణ 8వార్డులుగాను బిసి 4, జనరల్ 4.
ఐనపూరు గ్రామంలో 8వార్డు లుకు గాను ఎస్సి మహిళా 4 , బిసి మహిళ 2, మహిళ జనరల్ 4. అలంపాలి 8 వార్డులు గాను 2 ఎస్సి , బిసి 3 , 3 జనరల్ . చేగుంట 10, వార్డులు గాను 6 ఎస్సి, 2 బిసి , 5 జనరల్ . గుడెబల్లూరు 14 వార్డులుగాను 2ఎస్సి , బిసి 5, జనరల్ 7.గురుజల్ 8 వార్డులుగాను బిసి 4, జనరల్ 4.హిందూపూర్ 12 వార్డులుగాను 2 ఎస్సి బిసి 5, జనరల్ 5. కున్సీ 10వార్డులుగాను 2ఎస్సి, 4బీసీలు, జనరల్ 4.కూసుమూర్తి



8వార్డులుగాను , 4 బీసీ , జనరల్ 4.ముడుమల్ 10 వార్డులుగాను 5 బిసి , జనరల్ 5.మురహరి దొడ్డి 8వార్డులుగాను 1ఎస్సి, 3 బిసి, జనరల్ 4. తంగడిగి 8వార్డులుగాను ఎస్సి 1, బిసి 3,జనరల్ 4. ఖాన్ దొడ్డి 8వార్డులుగాను బిసి 4 జనరల్ 4 రిజర్వేషన్ లు ఖరారు అయినట్లు వారు అన్నారు.



## సిబ్బందికి సందేశం - హెల్మెట్ తప్పనిసరి శిరస్త్రాణం ధరిస్తే ప్రాణాలు రక్షించబడతాయ్ణు : అదనపు కలెక్టర్

మహబూబ్ నగర్ నవంబర్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిబ్బందిలో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించే కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయానికి ద్విచక్రవాహనంతో హాజరయ్యే సిబ్బంది శిరస్త్రాణం (హెల్మెట్) ధరించినందుకు వారిని ప్రోత్సహిస్తూ పెన్నులు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్ సిబ్బందిని ఆదర్శంగా తీసుకుని ఇతర శాఖల ఉద్యోగులందరూ విధులకు వచ్చే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదాలను నివారించడంలో, ప్రాణాలను రక్షించడంలో హెల్మెట్ కీలక భూమిక పోషిస్తుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ సువర్ణరాజు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్న సందర్శించిన ఎస్వీఎం విద్యార్థులు





నర్వ నవంబర్ 22 ప్రజా జ్యోతి నారాయణ పేట జిల్లా నర్వ మండలం శాఖ గ్రంథాలయాన్ని శనివారం నర్వ మండల కేంద్రంలోని ఎస్వీఎం పాఠశాల విద్యార్థులు సందర్శించారు, ఈ సందర్భంగా విద్యార్థులు గ్రంథాలయములోని చదివి అవగాహన పరుచుకున్నారు, ఎస్వీఎం పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ శెట్టి, రామన్ గౌడ్, మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయాన్ని అలవర్చుకోవాలని సూచించారు, గ్రంథాలయాల్లో మెదడుకు పదును పెట్టే విషయాలను తెలుసుకోవచ్చ అని తెలిపారు, విద్యార్థులే గాక విద్యావంతులు విరామ సమయములో ప్రతిరోజు ఓ గంట సమయాన్ని గ్రంథాలయాలకు కేటాయించి గ్రంథాలయం లోని గ్రంథాలను పుస్తకాలను చదివి కొత్త విషయాలు తెలుసుకోవచ్చు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణా మేడం, అను పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళల సాధికారతకు పెద్దపీట

**మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రోత్సాహం...**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...**

**మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ...**




కల్వకుర్తి నవంబర్ 22(ప్రజా జ్యోతి): మహిళల సాధికారతకు రేవంత్ సర్కార్ పెద్దపీట వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని మహిళా సమైక్య భవనంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సహిస్తుందని అన్నారు. పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ మహిళల సంక్షేమ అభివృద్ధిని విస్మరించిందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల సంక్షేమ అభివృద్ధిని కాంక్షిస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ ఏనాడు మహిళలను పట్టించుకోలేదని నేడు ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక చౌకబారు రాజకీయాలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీఓ ఎంపీ జనార్ధన్ రెడ్డి, తహసిల్దార్ ఇబ్రహీం, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ జెడ్పీటీసీ అశోక్ రెడ్డి, కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు షేక్ ఏజాస్, గోరటి శ్రీనివాసులు, కుర్మిద్ద మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, యువ నాయకులు సంతుయాదవ్, హరికృష్ణ, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ లతో పాటు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతుల విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం మా బాధ్యత



## - పీహెచ్‌డీ విద్యార్థిని విశాలకు ల్యాప్‌టాప్ అందజేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ నవంబర్ 22 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పీహెచ్‌డీ స్కాలర్ జి. విశాలకి ల్యాప్‌టాప్‌ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. రాజేంద్రనగర్‌కు చెందిన రామకృష్ణా రెడ్డి - శాంతల దంపతుల కుమార్తె విశాల ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో పీహెచ్‌డీ చేస్తున్నారు. పాలమూరు యూనివర్సిటీలో ఎం.కాం చదివే సమయంలో గోల్డ్ మెడల్ సాధించి, గవర్నర్ చేతుల మీదుగా పతకం అందుకున్న ప్రతిభావంతురాలిగా గుర్తింపు పొందింది.

పరిశోధన అవసరాల నిమిత్తం ల్యాప్‌టాప్ మంజూరు చేయాలని విశాల సమర్పించిన వినతికి స్పందించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, వెంటనే ల్యాప్‌టాప్ అందజేస్తామని హామీ ఇచ్చి, ఈరోజు క్యాంపు కార్యాలయంలో ఆమెకు ల్యాప్‌టాప్‌ను అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని విద్యా విజయాలు సాధించాలని ఆమెను అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని, విద్యాభివృద్ధి కోసం అవసరమైన సహకారం నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.